షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు　తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...
సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 28 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 28 january 2025 PAGES : 8 PRICE : 5/-

# సంపద సృష్టించాలి



- ఫిజికల్ హెల్త్ ఇండెక్స్‌లో ఏపీ స్థానం ఇదే...
- వైసీపీ హయాంలో ప్రభుత్వ కార్యాలయాల తాకట్టు
- "ఆర్థిక పరిస్థితి చూసి.. ఆ రాష్ట్ర పరిస్థితి చెప్పగలం
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటేనే సంక్షేమం, అభివృద్ధి
- ఏ రాష్ట్రమైనా బాగుపడాలంటే సంపద సృష్టించాలి
- ఆదాయం పెంచి.. సంక్షేమానికి డబ్బు కేటాయించాలి
- అప్పులు చేసి తిరిగి చెల్లించే శక్తి ఏపీకి లేదు
- అందుకే గత ప్రభుత్వం ప్రభుత్వ ఆఫీసులను తాకట్టు పెట్టారు
- నీతి ఆయోగ్ ఇచ్చిన రిపోర్టుపై మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు
- ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెట్టింది
- గత ఐదేళ్లలో వచ్చిన డబ్బును ఏం చేశారో తెలియడం లేదు

**అమరావతి**

ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించిందని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఏపీ ఆర్థిక పరిస్థితిని నీతి ఆయోగ్ నివేదిక వివరించిందని అన్నారు. నీతి ఆయోగ్ నివేదికలో ఏపీ ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ఆర్థిక విధ్వంసానికి నీతి అయోగ్ నివేదికే నిదర్శనమని చెప్పారు. రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం అందరూ ఆలోచించాలని తెలిపారు. ఆరోగ్యం, ఆర్థిక అంశాల్లో ఏపీలో ఉన్న పరిస్థితిని నీతి ఆయోగ్ వెల్లడించింది. ఈ నివేదికపై సీఎం చంద్రబాబు స్పందించారు. నాయకుల సమర్థత ఆధారంగా ఆ రాష్ట్ర ప్రజల భవిష్యత్ ఆధారపడి ఉంటుందని అన్నారు. నాయకుల అసమర్థత, తెలియని తనంతో రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారుతుందని సీఎం చంద్రబాబు చెప్పారు.

వైసీపీ హయాంలో ప్రభుత్వ కార్యాలయాల తాకట్టు..

నీతి అయోగ్ ఇచ్చిన నివేదిక ఏపీ ఆర్థిక పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందనేది వివరించిందని అన్నారు. 2014-2015 నుంచి 2022-2023 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నీతి ఆయోగ్ సమీక్షించిందని అన్నారు. ఫిజికల్ హెల్త్ ఇండెక్స్‌లో ఏపీ చివరిలో ఉందని నీతి ఆయాగ్ చెప్పిందని గుర్తుచేశారు. ఏపీకి కనీసం అప్పు తీసుకునే అర్హత కూడా లేకుండా గత జగన్ ప్రభుత్వం చేసిందని మండిపడ్డారు. కనీసం చేసిన అప్పులకు వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అభివృద్ధి పనులపై - మిగతా3లో



## ఉత్తరాంధ్రకు ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి

- సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ చరిత్ర సృష్టించింది
- విశాఖలో ప్రజాప్రతినిధుల సమావేశంలో మంత్రి నారా లోకేష్
- క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలను బలోపేతం చేయడంపై నేతలు దష్టిసారించాలి.

**విశాఖపట్నం**

ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ఇంటింటికి వెళ్లి నేతలు వివరించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన అందుబాటులో ఉన్న ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులు, నాయకులతో లోకేష్ సమావేశమయ్యారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలతో పాటు సంస్థాగత అంశాలపై దాదాపు రెండున్నర గంటల పాటు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలను బలోపేతం చేయడంపై నేతలు దష్టిసారించాలి. కోటికి పైగా సభ్యత్వ నమోదుతో తెలుగుదేశం పార్టీ చరిత్ర సష్టించింది. కార్యకర్తలకు అన్ని విధాల అండగా నిలవాలి. పార్టీ సుప్రీం. పార్టీ వల్లే ఈ స్థాయిలో ఉన్నామని నాయకులు గుర్తుంచుకోవాలి. పార్టీ వల్లే నేను యువగళం పాదయాత్ర చేయగలిగా. ఏపీ అభివద్ధికి ప్రధాని మోడీ సహకరిస్తున్నారు. ఎన్డీయే ప్రభుత్వ సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్న కసి ఉండాలి. ప్రతి అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలి. ప్రజా సమస్యల పరిష్కారానికి కషి చేయాలని మంత్రి లోకేష్ నేతలకు - మిగతా3లో

## వక్ఫ్ సవరణల బిల్లుకు జేపీసీ ఆమోదం

- ఎన్డీయే ప్రతిపాదించిన 14 సవరణలకు ఆమోదం
- విపక్షాలు సూచించిన మార్పులకు తిరస్కరణ
- "మొత్తం 44 సవరణలు చర్చకు వచ్చాయి
- సభ్యులందరిని సవరణలు సూచించాల్సిందిగా కోరాం
- 6 నెలలపాటు సమగ్ర చర్చ జరిపాం
- జేపీసీ కమిటీ చైర్మన్ జగదాంబికా పాల్ ఆ వివరాలు వెల్లడి



## జగన్‌కు సుప్రీంకోర్టులో ఊరట

- కేసులను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని రఘురామ కృష్ణంరాజు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది
- జగన్ బెయిల్ రద్దు, కేసుల విచారణ వేరే కోర్టుకి తరలించాలంటూ రెండు పిటిషన్లు వేశారు
- బెయిల్‌పై ఉన్న జగన్, ఇప్పటివరకు నిబంధనలు ఉల్లంఘించినట్టు లేదని తెలిపింది న్యాయస్థానం

**హైదరాబాద్**

జగన్‌కు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఆయనపై ఉన్న కేసులను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని రఘురామ కృష్ణంరాజు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఆయన బెయిల్ రద్దు చేయాలని వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు పిటిషనర్. సోమవారం వాదనల్లో అసలేం జరిగింది? జగన్ బెయిల్ రద్దు, కేసుల విచారణ వేరే కోర్టుకి తరలించాలంటూ రెండు పిటిషన్లు వేశారు ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు. ఈ రెండింటిపై - మిగతా3లో










## ప్రధాని మోదీకి పేద ప్రజల కంటే 'వారే' ముఖ్యం

- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- అదానీ, అంబానీ లాంటి వాళ్లకు దేశ సంపదను దోచి పెడుతోన్నారు
- రాజ్యాంగం లేకుంటే దేశంలో ఎవరు మిగలరు
- రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను మోదీ ప్రభుత్వం అవమానిస్తోంది

## కూటమి పార్టీలపై స్పందించవద్దు

- జన సైనికులకు పవన్ కల్యాణ్ కీలక సూచనలు
- సోషల్‌మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు, కూటమి అంతర్గత విషయాలపై ఎవరైనా నాయకులు స్పందించినా సరే.. ఎవరూ ప్రతిస్పందించవద్దు
- 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ - టీడీపీ - బీజేపీ కూటమి సాధించిన అద్వితీయ ఘన విజయం చారిత్రాత్మకం
- అనవసరమైన వివాదాల జోలికి, విభేదాల జోలికి వెళ్ళవద్దని విజ్ఞప్తి



**అమరావతి**

జనసేన కార్యకర్తలకు, నాయకులకు ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక సూచనలు చేశారు. అనవసరమైన వివాదాల జోలికి వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. సోషల్‌మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు, కూటమి అంతర్గత విషయాలపై ఎవరైనా నాయకులు స్పందించినా సరే.. ఎవరూ ప్రతిస్పందించవద్దని సూచించారు. ఈ మేరకు జనసైనికులకు పవన్ కల్యాణ్ సుదీర్ఘ లేఖ రాశారు. పవన్ కల్యాణ్ రాసిన లేఖ యదాతథంగా.. ప్రియమైన జనసైనికులకు, వీరమహిళలకు, జనసేన నాయకులకు నా హృదయపూర్వక నమస్కారం, 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ - టీడీపీ - బీజేపీ కూటమి సాధించిన అద్వితీయ ఘన విజయం చారిత్రాత్మకం. ఇది కేవలం ఒక్క కూటమి బలం మాత్రమే కాదు.. గత ఐదేళ్ల వైసీపీ నిరంకుశ పాలనపై, పాలకుల అవినీతిపై, సంఘ విద్రోహక చర్యలపై, చట్ట సభల్లో వారు - మిగతా3లో

# కూటమి పార్టీలపై స్పందించవద్దు..

-మొదటిపేజీ తరువాయి

చేసిన జుగుప్సాకర వ్యవహార శైలిపై, శాంతి భద్రతల వైఫల్యాలపై, ముఖ్యంగా అభివృద్ధికి తావులేకుండా రాష్ట్రాన్ని తిరోగమనం పాలు చేసి, అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చడంపై విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు, సుస్థిరమైన ప్రభుత్వం కోసం, స్థిరమైన నాయకత్వం కోసం, రాష్ట్ర పరిపాలనను, అభివృద్ధిని గాడిలో పెట్టేందుకు అనుభవం కలిగిన పాలన, భావి తరాల భవిష్యత్తు గురించి ఆలోచించే నాయకులు కలిసి రావడంతో, కూటమిపై నమ్మకంతో ప్రజలు 94% విజయంతో 164/175 స్థానాలను కూటమికి, 100% స్ట్రైక్ రేట్‌తో పోటీ చేసిన 21/21 అసెంబ్లీ స్థానాలు, 2/2 పార్లమెంటు స్థానాల్లో జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించారు. కట్టబెట్టారు.

ఈ విజయాన్ని ప్రజలు మనకు ఇచ్చిన బాధ్యతగా మలచుకుని అధికారం చేపట్టిన రోజు నుంచి గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో, కేంద్ర సహాయ, సహకారాలతో, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో సమగ్రాభివృద్ధి సాధించే దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తుంది. అధికారం చేపట్టిన 7 నెలల కాలంలో దాదాపు 3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నా,




మారుమూల గ్రామాలలో నాణ్యమైన రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పన జరుగుతున్నా, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షేమాన్ని – అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకుకెళ్తున్నా సరే దానంతటికి కారణం 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుని, యువతకు 25 ఏళ్ల భవిష్యత్తు అందించాలనే ధృఢ సంకల్పమే కారణం.

ఇలాంటి పరిస్థితుల్లో కూటమి మూడు పార్టీల శ్రేణులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, కూటమి ఆశయాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది. అనవసరమైన వివాదాల జోలికి, విభేదాల జోలికి వెళ్ళవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలపై కానీ, కూటమి అంతర్గత విషయాలపై కానీ, పొరపాటున ఎవరైనా నాయకులు స్పందించినా సరే, దయచేసి ఎవరూ కూడా ప్రతిస్పందనగా మీ వ్యక్తిగత అభిప్రాయాలు వెల్లిబుచ్చడం కానీ, బహిరంగంగా చర్చించడం కానీ చేయవద్దు. ఎంతో బాధ్యతగా 5 కోట్ల ప్రజల ఆశలను నెరవేర్చాలనే లక్ష్యంతో, 2047 నాటికి స్వర్ణ ఆంధ్ర సాధించి, వికసిత్ భారత్ సాధనలో 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా కలిసి కట్టుగా పని చేస్తున్న సందర్భంలో ప్రతీ ఒక్కరూ చేయీ, చేయీ కలిపి నడవాల్సిన అవసరం ఉంది. నేను ఏ రోజు పదవుల కోసం రాజకీయం చేయలేదు, భవిష్యత్తులో కూడా చేయను, నాకు తెలిసింది కష్టాల్లో ఉన్న వారి కన్నీరు తుడవటం, వారికి అండగా నిలబడటం, నేను పుట్టిన నేలను అభివృద్ధి చేయాలనుకోవడం మాత్రమే. ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరూ గ్రహించి కూటమి ఔన్నత్యాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తూ, మార్చి 14 న జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున పార్టీ భవిష్యత్తు లక్ష్యా గురించి సమగ్రంగా చర్చించుకుందామని తెలియజేస్తున్నాను.

# సంపద సృష్టించాలి

-మొదటిపేజీ తరువాయి

ఎక్కువ నిధులు ఖర్చు చేయాలని చెప్పారు. అప్పులు చేసి పనులు చేస్తే ఇబ్బందులు పెరుగుతాయన్నారు. అప్పు చేస్తే తిరిగి చెల్లించే శక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లేదని చెప్పారు. పన్నులు పెరుగుతాయి, అప్పులు చేయాల్సి వస్తోందని అన్నారు. అందుకే వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెట్టిందని ఆరోపించారు. గత ఐదేళ్లలో వచ్చిన ఆదాయం ఏం చేశారో తెలియదని సీఎం చంద్రబాబు అన్నారు.

### సంపద సృష్టించాలి..

"ఆర్థిక పరిస్థితి చూసి.. ఆ రాష్ట్ర పరిస్థితి చెప్పగలం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటేనే సంక్షేమం, అభివృద్ధి. ఏ రాష్ట్రమైనా బాగుపడాలంటే సంపద సృష్టించాలి. ఆదాయం పెంచి.. సంక్షేమానికి డబ్బు కేటాయించాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే.. ప్రజలకు ఇబ్బందులు తప్పవు. వైసీపీ పాలనలో వృద్ధి రేటు సగానికి పైగా పడిపోయింది. నేను గతంలో చెప్పిన విషయాలను ఇప్పుడు నీతి ఆయోగ్ ధ్రువీకరించింది. వెంటిలేటర్‌పై ఉండే ప్రభుత్వాన్ని వెంటిలేటర్ తేసేశాం. కానీ పరిగెత్తే పరిస్థితి లేదు. ఆదాయం పెరగాలి..అందుకనుగుణంగా పనిచేస్తున్నాం. డేట్ రీ షెడ్యూల్‌కు వెళ్తున్నాం. ఇప్పుడు అప్పులు ఇచ్చే పరిస్థితి లేదు. ఆదాయం , తలసరి ఆదాయం పెరగాలి. కానీ తలసరి అప్పు పెరిగింది. వైసీపీ ప్రభుత్వం చేసిన దుర్మార్గం ఇది. నేను మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశాను. కానీ ఈసారి పరిస్థితి ఎప్పుడు లేదు. ప్రజలు అందరికీ చెబుతున్నా...కొంత ఆలస్యం అయింది...అందరు అర్థం చేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం. ఆదుకోబట్టి కొంతవరకు నిలబడ్డాం. 2019లో టీడీపీ గెలిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదు. నేను ఢిల్లీ వెళ్తే చాలామంది అధికారులు మీరు ఆర్థికంగా నిలవడగలుగుతారా? అని అడిగారు. దీనిని రివైవ్ చేస్తాం.. త్వరలోనే



గాడిలో పెడతాం." అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### అప్పు తెచ్చి వడ్డీలు కట్టారు..

"అప్పులు తెచ్చి జల్సాలు చేశారు.. ఆదాయం ఎలా పెరుగుతుంది. గత ఐదేళ్లలో వచ్చిన ఆదాయం ఏం చేశారో తెలియదు. మంచి రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి పడేశారు. ఏపీని అప్పుల ఊబిలోకి నెట్టేశారు. తెచ్చిన అప్పులో కనీసం 50శాతం క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌కు పెట్టాలి. వైసీపీ హయాంలో అప్పు తెచ్చి వడ్డీలు కట్టారు. గత ఐదేళ్లలో కమిటెడ్ ఎక్స్‌పెండీచర్ 11.6శాతానికి చేరింది. స్టేట్ ఓన్ రివెన్యూ గ్రోత్ రేట్ పడిపోతూ వస్తోంది. అప్పు తీర్చలేని పరిస్థితికి తెచ్చారు. ఏపీని శ్రీలంక చేస్తున్నారని అప్పుడే చెప్పాను" అని సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### టెక్నాలజీతో మెరుగ్గా ప్రభుత్వ సేవలు: చంద్రబాబు

ఆర్టీజీఎస్‌పై ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటిలో ఏఐ ప్రొఫెషనల్ ఉండాలని చెప్పారు. ఏఐను కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందని అన్నారు. టెక్నాలజీతో మెరుగ్గా ప్రభుత్వ సేవలు అందిస్తుందన్నారు. ఆర్టీజీఎస్‌తో అన్ని శాఖల డేటా అనుసంధానం చేస్తామని వివరించారు. త్వరలో వాట్సాప్ గవర్నెన్స్ ప్రవేశపెడతామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# రైతులు కన్నీరు పెట్టినా కనికరించలేదు

-మొదటిపేజీ తరువాయి

పోలవరం నిర్మాణ పనులు మొత్తం ఆపివేస్తే.. ఇప్పుడు చంద్రబాబు మళ్లీ ఊపిరి పోశారన్నారు. పోలవరం లెఫ్ట్ కెనాల్‌ను ఇటీవల చంద్రబాబు సందర్శించారని.. ఉత్తరాంధ్ర, రాయలసీమకు నీరు ఇవ్వాలని చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు.

### టైం బాండ్ పెట్టుకుని మరీ...

ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకున్నా కొంతవరకైనా నీరు ఇచ్చేలా పనులు చేస్తున్నారన్నారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులు పూర్తి చేసి 2025 జులైకు ఉత్తరాంధ్రకు నీరు ఇవ్వనున్నారని తెలిపారు. రూ.1050 కోట్ల రూపాయలతో చేపట్టిన పనులకు అన్ని అనుమతులు ఇప్పించారన్నారు. బాటిల్ నెక్‌పై సమీక్ష చేసి పురుషోత్తం పట్నం మీదుగా ఉత్తరాంధ్రకు నీరు ఇస్తామని.. దీనిపై అధికారులతో సమీక్ష చేసి పలు సూచనలు చేశామన్నారు. గత వైసీపీ పాలనలో పార మట్టి, కట్ట సిమెంట్ కూడా వేయలేదని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర ప్రజలకు అన్ని విధాలా అన్యాయం చేసిన ఘనుడు జగన్‌మోహన్ రెడ్డి అంటూ విరుచుకుపడ్డారు. నిర్ణీత టైం బాండ్ పెట్టుకుని మరీ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఇంకా పోలవరం గురించి వైసీపీ నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు సారధ్యంలో డయా ఫ్రం వాల్ నిర్మాణం చేస్తే.. జగన్ జమానాలో అదే డయా ఫ్రం వాల్ కొట్టుకుపోయేలా చేశారన్నారు. అసెంబ్లీలో పోలవరం ప్రాజెక్టు గురించి అడిగితే వైసీపీ నేతలు చెప్పకుండా పారిపోయారని వ్యాఖ్యలు చేశారు.




### కుర్చీ కోసం రాజకీయ డ్రామాలు..

జగన్ ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. కుర్చీ కోసం జగన్ రాజకీయ డ్రామాలు ఆడారన్నారు. 2019–24 మధ్య ఎన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మాణం చేశారని ప్రశ్నించారు. పోలవరం రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్‌లో నీరు ఉంటేనే రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఏపీ చరిత్రలో సీఎంగా జగన్ చేసినంత దగా ఎవరూ చేయలేదన్నారు. ఈ యేడాది డిసెంబరు నాటికి డయా ఫ్రం వాల్ పూర్తి చేస్తామని వెల్లడించారు. 2027 చివరి నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు సాగు, తాగు నీరు ఇస్తామన్నారు. చింతలపూడి ప్రాజెక్టును కూడా అటకెక్కించారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల, నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం పడిందన్నారు. ఇప్పుడు ఉన్న అడ్డంకులను అధిగమించి పనులు పూర్తి చేస్తామన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేస్తున్నామని చెప్పారు. కృష్ణా, గోదావరి నదులకు ద్రోహం, దగా చేసిన వ్యక్తి జగన్ అంటూ విరుచుకుపడ్డారు. విభజన చట్టం ప్రకారం మనకు నీరు, ప్రాజెక్టుల వాడకంపై ఒప్పందం జరిగిందని తెలిపారు.

### ఆచితూచి నిధులు...

జగన్ ప్రభుత్వంలో 2023 సంవత్సరంలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై కేంద్రం నుంచి వచ్చిన సూచనలను పట్టించుకోలేదన్నారు. జగన్ తన కేసుల కోసం తెలుగు ప్రజలు భవిష్యత్తును తాకట్టు పెట్టారన్నారు. ప్రజల హక్కులను హరించే విధంగా జగన్ వ్యవహరించారన్నారు. విభజన చట్టం ప్రకారం నిధులు, నియామకాలు ఉన్నా జగన్ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో తప్పకుండా ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. 14 లక్షల కోట్లు అప్పులు పెట్టి గత పాలకులు వెళ్లారని.. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెడతామన్నారు. అన్నీ పూర్తి చేయాలని ఉన్నా ఆర్థిక ఇబ్బందులు ప్రభుత్వానికి ఉన్నాయని తెలిపారు. 2014–2019 మధ్య అభివృద్ధికి నిధులు సీఎం చంద్రబాబు వెంటనే ఇచ్చేవారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల ఇప్పుడు ఆచితూచి చంద్రబాబు నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు. ఐదు సంవత్సరాల్లో జరిగిన విధ్వంసాన్ని సరిచేయడానికి కొంత సమయం పడుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## ఉత్తరాంధ్రకు ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి

-మొదటిపేజీ తరువాయి

దిశానిర్దేశం చేశారు. రైల్వే జోన్, విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యలు 7 నెలల్లోనే పరిష్కరించాం. అనేక ఐటి కంపెనీలు, పరిశ్రమలు తీసుకొస్తున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో పాటు విశాఖ ఎంపీ శ్రీ భరత్, ఉతరాంధ్ర జిల్లాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## జగన్‌కు సుప్రీంకోర్టులో ఊరట

-మొదటిపేజీ తరువాయి

సోమవారం సుప్రీంకోర్టులో జస్టిస్ నాగరత్నం ధర్మాసనం విచారణ చేపట్టింది. బెయిల్‌పై ఉన్న జగన్, ఇప్పటివరకు నిబంధనలు ఉల్లంఘించినట్టు లేదని తెలిపింది న్యాయస్థానం. ఎలాంటి సంఘటనలు జరగలేదని తెలిపింది. దీంతో ఆ పిటిషన్ వెనక్కి తీసుకోవాలని పిటిషనర్ తరపు న్యాయవాది భావించారు. అందుకు ధర్మాసనం అనుమతించింది.జగన్ కేసులకు సంబంధించి హైకోర్టు పర్యవేక్షణ చేస్తుందని, రోజువారీ విచారణ జరపాలని చెప్పింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో వేరే రాష్ట్రానికి బదిలీ చేస్తే విచారణ మరింత జాప్యం జరిగే అవకాశముందని అభిప్రాయ పడింది. దీంతో ఆయన పిటిషన్‌కు కొట్టివేసింది.ఎంపీ, ఎమ్మెల్యేల కేసులకు సంబంధించి విచారణలో రోజువారీ చేపట్టాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెల్సిందే. జగన్ కేసుల్లో మాత్రం శుక్రవారం మాత్రమే విచారణ చేస్తున్నారని పిటిషన్ న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. పదేళ్లు కిందట తెలంగాణ ఏర్పడిందని, కేసుల విచారణ అక్క అడుగు ముందుకు పడలేదన్నారు. ఆరుసార్లు జడ్జీలు బదిలీ అయిన విషయాన్ని గుర్తు చేశారు. జగన్–సీబీఐ కుమ్మక్కు అయినట్టు ఉందని, అందుకే విచారణ ముందుకు వెళ్లలేదన్నారు.

## రామ్మోహన్‌నాయుడికి అవమానం

### గుంటూరు పర్యటనలో మనసులో మాట బయటపెట్టిన కేంద్రమంత్రి

**గుంటూరు జిల్లా:** వైసీపీ హయాంలో మంత్రులకు ఎలాంటి అధికారం లేదని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు విమర్శించారు. బీసీల ధైర్యాన్ని చూపించి పార్లమెంటులో తాను గట్టిగా నిలబడ్డానని తెలిపారు. తనను గతంలో పార్లమెంటులో అవమానించేలా వైసీపీ సభ్యులు మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రన్నాయుడు వారసుడిగా వచ్చిన తనను 3సార్లు ఎంపీగా గెలిపించారని గుర్తుచేశారు. వయసులో చిన్నవాడినైనా తనకు కేంద్రమంత్రిగా చంద్రబాబు అవకాశం కల్పించారని చెప్పారు. బీసీలంటే చంద్రబాబుకు ఎంత ప్రేమో చెప్పేందుకు తానే నిదర్శనమన్నారు. బీసీలంతా ఐకమత్యంతో పనిచేసి సమస్యల పరిష్కారం కోసం పని చేద్దామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఇవాళ(సోమవారం) గుంటూరు జిల్లాలో రామ్మోహన్ నాయుడు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రామ్మోహన్ నాయుడు పాల్గొని మీడియాతో మాట్లాడారు. ఏపీలో బీసీల నాయకత్వానికి స్వర్గీయ ఎన్టీఆర్ పునాదులు వేశారని తెలిపారు. నేటి తరానికి ఈ విషయాలన్నీ తెలియజెప్పాల్సిన అవసరముందని అన్నారు. పంచాయతీ మెట్లు ఎక్కలేని బీసీలను పార్లమెంటు మెట్లు ఎక్కేలా తెలుగుదేశం పార్టీ అవకాశం ఇచ్చిందని అన్నారు. ఎన్టీఆర్ వేసిన పునాదులను పటిష్టం చేసేలా చంద్రబాబు పని చేస్తున్నారని అన్నారు. బీసీలకు ఏదైనా కొత్త పథకం ప్రారంభమైందంటే అది కేవలం టీడీపీ హయాంలోనే అని తెలిపారు. చంద్రబాబు ఏర్పాటు చేసిన ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలతో బీసీలు బాగా చదువుకునే అవకాశం వచ్చిందని అన్నారు. బీసీ బిడ్డలు నేడు వైద్యులుగా, ఇంజనీర్లుగా దేశవిదేశాల్లో స్థిరపడేందుకు చంద్రబాబు కృషి చేశారని అన్నారు. సమాజంలో మార్పు రావాలంటే ఒక్కరితో సాధ్యం కాదు... అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ప్రపంచాన్ని ఏలే తరంలో మన బీసీలు కూడా ఉండాలని అన్నారు. రాష్ట్రంలోని బీసీలంతా అండగా నిలిచారు కాబట్టే టీడీపీ అభ్యర్థులకు రికార్డు మెజార్టీలు దక్కాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## పేదలకు చెందిన భూములు మార్చేసిన అధికారులపై చర్యలు

**రాజధాని పరిధిలో రిజిస్ట్రేషన్ విలువను పెంచబోం**

**రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**

**అమరావతి :** పేదలకు చెందిన భూముల వివరాలు మార్చే ప్రయత్నం చేసిన అధికారులపై చర్యలు ఉంటాయని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో చేసిన భూ అరాచకాలతో ప్రజలకు తీవ్ర సమస్యలు తలెత్తాయని.. రెవెన్యూ సదస్సుల ద్వారా వాటిని తొలగించే ప్రయత్నం చేస్తున్నామని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసఅన్నారు. సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని చెప్పారు. సింహాచలం పంచగ్రామాల భూముల సమస్యపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకుని పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. రిజిస్ట్రేషన్ విలువల హేతుబద్ధీకరణ త్వరలో ఉంటుందని అనగాని తెలిపారు. గుంటూరు, మార్కాపురం తదితర ప్రాంతాల్లో బుక్ వాల్యూ తక్కువే ఉందన్నారు. కొన్ని చోట్ల తగ్గిస్తే.. మరికొన్ని చోట్ల రిజిస్ట్రేషన్ విలువలు పెరుగుతాయన్నారు. నాలా పన్ను కూడా రేషనలైజ్ చేస్తున్నామని మంత్రి తెలిపారు. గ్రోత్ కారిడార్లలో రిజిస్ట్రేషన్ విలువల పెంపు ఉంటుందని చెప్పారు. రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామాల్లో రిజిస్ట్రేషన్ విలువలు పెంచకూడదని నిర్ణయించిన్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబోతున్నాయని అనగాని చెప్పారు. దావోస్ పర్యటనలో సీఎం చంద్రబాబును చాలా మంది పారిశ్రామికవేత్తలు కలిసి హామీ ఇచ్చారన్నారు. వైకాపా నిర్బంధాలకు వ్యతిరేకంగా చేసిన 'యువగళం' పాదయాత్రకు నేటితో రెండేళ్లు పూర్తయిందని చెప్పారు. జగన్ ప్రభుత్వ అడ్డంకులన్నీ అధిగమించి లోకేశ్ పాదయాత్ర చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలనూ రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి సత్యప్రసాద్ చెప్పారు.

## రచ్చ లేపిన ఫ్లెక్సీ..

## కేడర్ మధ్య కర్రలతో ఫైటింగ్

**ధర్మవరం :** ఏపీలో అధికారం పోయిన తర్వాత వైసీపీ కేడర్ తలో దిక్కు చెదిరిపోతోంది. అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ కార్యకర్తలు టీడీపీ కేడర్‌పై దాడులు చేశారు. ప్రస్తుతం అధికారం లేకపోవడంతో ఫ్యాన్ పార్టీ కేడర్.. వీలైతే జనసేన, లేదంటే బీజేపీ వైపు మొగ్గు చూపుతోంది. చేరిన కేడర్‌తో టీడీపీ కార్యకర్తలతో విభేదాలు మొదలయ్యాయి. చివరకు కొట్టుకునే వరకు వచ్చింది. లేటెస్ట్‌గా అనంతపురం జిల్లా ధర్మవరం టౌన్‌లో ఇలాంటి ఘటన చోటు చేసుకుంది.ఫ్లెక్సీలు కట్టే విషయంలో ధర్మవరంలో టీడీపీ–బీజేపీ కేడర్ మధ్య ఘర్షణ జరిగింది. అది చిలికి చిలికి గాలివానగా మారింది. ఇరువర్గాల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. ఒకరిపై మరొకరు కర్రలతో దాడులు చేసు కోవడం కలకలం రేపుతోంది. గతంలో వైసీపీ కోసం పని చేసి, ఇప్పుడు బీజేపీలో ఎలా చేరతారని ప్రశ్నిస్తున్నారు టీడీపీ నేతలు.పార్టీ కేడర్ మధ్య ఘర్షణ విషయం తెలియగానే పోలీసులు అలర్ట్ అయ్యారు. వెంటనే ఘటన జరిగిన ప్రాంతానికి చేరుకున్నారు. బాధ్యులపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు పోలీసులు. ఇంతకీ అసలేం జరిగింది. ఇంకాస్త డీటేల్స్‌లోకి వెళ్దాం. మంత్రి సత్యకుమార్ సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు జమీన్ సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఆయన చేరికను టీడీపీ కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు. టీడీపీ నేత శ్రీరామ్ మద్దతుదారులు జమీన్ ఫ్లెక్సీని చించివేశారు. దీంతో ఇరువర్గాల కేడర్ మధ్య ఫైటింగ్ కు దారి తీసింది. ఈ ఘటనలో వాహనాలు ధ్వంసమైనట్లు సమాచారం.

## ఆ మంత్రులు ఎవరు...

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ లో మంత్రులకు చెమటలు పట్టించే వార్త ఇది. ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయం నుంచి మంత్రుల పనితీరుపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు అందాయి. అధికారులు ఈ నివేదికను తయారు చేసి పంపాలని కోరడంతో మంత్రుల గుండెల్లో గుబులు బయలుదేరింది. గత కొన్ని మంత్రి వర్గ సమావేశాల నుంచి చంద్రబాబు తమ పనితీరుపై నివేదికలు ఇవ్వాలని పదే పదే చంద్రబాబు కోరుతున్నారు. అయితే ముగ్గురు మంత్రులు మినహా ఎవరూ నివేదికలు అందించలేదు. దీంతో స్వయంగా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. మంత్రుల పనితీరుపై తమ కార్యాలయానికి వెంటనే నివేదిక పంపాలని ముఖ్యమంత్రి కార్యాలయం కోరింది ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు తన మంత్రివర్గంలో తొలిసారి సీనియర్లను పక్కన పెట్టి యువతకు ప్రాధాన్యత కల్పించారు. అయితే ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏడు నెలలు గడుస్తుండటంతో వారి పనితీరును అధ్యయనం చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. పనితీరు ఆధారంగానే మంత్రి పదవిలో వారిని కొనసాగించాలా? లేదా? అన్ననిర్ణయం కూడా తీసుకోనున్నారు. అనేక విషయాల్లో మంత్రులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండటం చంద్రబాబు దృష్టికి వచ్చింది. దీంతో పాటు కొందరు మంత్రులు తమకు అప్పగించిన శాఖలపై పట్టు సాధించకపోవడంతో పాటు జిల్లాల్లోనూ కూటమి నేతల మధ్య విభేదాలను చక్కబెట్టడంలో విఫమయ్యారన్న అభిప్రాయంతోనే చంద్రబాబు ఈ నివేదికను కోరినట్లు సమాచారం.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 27)**
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక, సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి చెప్పారు. సోమవారం పి.సి.పల్లి మండలంలోని అదే గ్రామంలో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో "పల్లె పండుగ" కార్యక్రమంలో భాగంగా నిర్మించిన సి.సి. రోడ్లకు స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి ఆయన ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల పాటు సిమెంట్ రోడ్ల కోసం ఎదురు చూసిన ప్రజలకు తమ ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలలలోనే వారి ఆకాంక్షలను నెరవేర్చామన్నారు. ఇందు కోసం ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మంత్రి చెప్పారు. ఎంపీడీవో ప్రభాకర శర్మ, తహసీల్దార్ ఉషా,





పంచాయతి రాజ్ డి.ఈ. శ్రీధర్‌రెడ్డి, ఏఈ తిరుపాలయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనతరం కంచర్లవారిపల్లె జిల్లా పరిషత్ హై స్కూల్‌ను మంత్రి, ఎమ్మెల్యే సందర్శించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. దాని నాణ్యతను పరిశీలించేందుకు వారితో కలిసి భోజనము చేసారు. నాణ్యతపైన మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఖచ్చితంగా మెనూ పాటించాలని అదికారులకు స్పష్టం చేశారు. ఈ ప్రాంగణంలో పి.ఎం. శ్రీ పథకం క్రింద రూ.64.70 లక్షల విలువైన అదనపు తరగతుల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఆట మైదానం లో పనుల కోసం రూ.5 లక్షలను కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీని వారు సందర్శించారు. పి.ఎం. ఉష పథకం క్రింద నూతన భావన నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ నిర్మాణము, ప్రస్తుత భవనాలకు మరమ్మతులు, పరికరాలు, మౌలిక సదుపాయాలకు సుమారు రూ.5 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్య రంగ అభివృద్ధికి, యువతకు, ఉద్యోగ కల్పనకు తమ ప్రభుత్వము అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కనిగిరి ప్రాంతములో రిలయన్సు కంపెనీ ద్వారా

4

# చిన్న గుండెకు చేయూత

**చిన్న పిల్లలకు భరోసాగా ఆర్‌బీఎస్‌కే,బంగారు బాల్యం**
**కార్పొరేట్ ఆసుపత్రుల ద్వారా చికిత్సకు చర్యలు**
**స్క్రీనింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించిన కలెక్టర్**
**స్క్రీనింగ్‌కు హాజరైన 60 మంది**
**9 మందికి చికిత్స అవసరం అని గుర్తించిన అపోలో వైద్యులు**
**నిరంతరం ఈ ప్రక్రియ కొనసుగుతుంది**
**జిల్లా కలెక్టర్ తమీన్ అన్సారీయా**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27):**
జి జి హెచ్ ఆవరణలో (డీఐసీ) బాల భవిత కేంద్రంలో జరుగుతున్న గుండె జబ్బుల (పుట్టుకతో) స్క్రీనింగ్ క్యాంపును జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సోమవారం పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా స్క్రీనింగ్ చెయ్యబడ్డ వారి కోసం



ఈ క్యాంప్స్ నిర్వహిస్తున్నామని, సోమవారం 60 మందికి స్క్రీనింగ్ చేస్తున్నామని, వీరిలో తొమ్మిది మందికి చికిత్స అవసరం అని అపోలో వైద్యులు తెలిపారు. ఈ సందర్భగా హాజరైన తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తొలి దశలో జబ్బును గుర్తించి మీరు స్క్రీనింగ్ కోసం ముందు వచ్చారని అన్నారు. చిన్న పిల్లల గుండె జబ్బుల చికిత్స నిమిత్తం చెన్నై అపోలో వారితో ఒప్పందం జరిగింది అని, వారి వైద్యుల పర్యేక్షణలో ప్రస్తుతం స్క్రీనింగ్ జరుగుతుంది అని తెలిపారు. స్క్రీనింగ్ అనంతరం వారికి అవసరమైన చికిత్స అపోలో వారు అందిస్తారని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్నీ గమనించి గ్రామాల్లో వైద్య సిబ్బందికి మీ పిల్లల సమస్యలు తెలియ చేస్తే వారు స్క్రీనింగ్ కోసం పంపిస్తారని తెలిపారు. స్క్రీనింగ్ , చికిత్స కోసం వచ్చే వారికీ ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు.బంగారు బాల్యంలో భాగంగా ఈ స్క్రీనింగ్‌కి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్నీ గమనించి ప్రజలు ముందుకు రావాలని ఎంత ఖర్చు అయినా ప్రభుత్వమే భరిస్తుంది అని తెలిపారు. రాష్ట్రీయ బాల స్వస్త కార్యక్రమం, బంగారు

4

# ఎలక్షన్ సెల్ పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)**
2024 సార్వత్రిక ఎన్నికల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన ఎలక్షన్ సెల్ పోలీసు అధికారులు , సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పటిష్ట బందోబస్తు స్కీమ్ ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా ముగిసే విధంగా సమిష్టిగా, సమన్వయంతో ఎలక్షన్ సెల్ విభాగంలో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన 15 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేసారు. జిల్లా యొక్క నైసర్గిక, భౌగోళిక విస్తీర్ణం, సరిహద్దులు అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలు, మండలాలు, పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ స్టేషన్‌లు యొక్క సమాచారం, ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా గైడ్ లైన్స్ నుంచి వచ్చే సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధికారులకు చేర వేయడం అధికారులు ఆదేశాల ప్రకారం వాటిని కోడీకరించటం, క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ లిమిట్స్‌లో పూర్తి సమాచారం, భద్రతా పరంగా ముందస్తు సమాచారం సేకరించటం, ప్రతి రోజు డిఎస్ఆర్ పంపటం, జిల్లాతో డిజిపి ఆఫీస్, ఎన్నికల కమిషనర్ లతో సమన్వయంతో జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికలు జరగటానికి కృషి చేశారని జిల్లా ఎస్పీ కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జనరల్ ఎలక్షన్ సమయంలో ప్రకాశం జిల్లాలో పకడ్బందీగా బందోబస్తు స్కీమ్‌ను అమలు చేసినందుకు జిల్లా ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్‌కి రాష్ట్ర ఎన్నికల కమీషన్ నుండి ఎక్సలెన్స్ ఇన్ కండక్టింగ్ ఎలక్షన్స్, సెక్యూరిటీ మేనేజ్మెంట్ అవార్డు అందుకోవడం అభినందనీయమైన విషయమన్నారు. జిల్లాలో ఎక్కువ శాతం ఓటింగ్ నమోదైందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మెరుగ్గా పని చేయాలని, జిల్లాలో ఎక్కడ ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా సమిష్టిగా కృషి చేయాలని సిబ్బందికి జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ సీఐ వి సూర్యనారాయణ, ముండ్లమూరు ఎస్ఐ నాగరాజు, మహిళా పియస్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు. (తరువాయి 4లో...)



# షణ్ముఖ వెలుగు దిన పత్రిక మరింత అభివృద్ధి చెందాలి

## రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 27)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి వార్త వెలుగు వైపు అంటూ ప్రజా సమస్యల పట్ల ప్రత్యేక కథనాలు రాస్తూ ప్రజాదరణ పొందుతున్న పత్రిక షణ్ముఖ వెలుగు దిన పత్రిక అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం అద్దంకి పట్టణంలో జరిగిన అధికారుల సమీక్ష సమావేశంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రచురించిన 2025 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్ళాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రతి అభివృద్ధి పనిని ప్రజలకు తెలియజేస్తూ వారిని చైతన్యవంతులు చేయాలని ఆకాంక్షించారు. తమ ప్రభుత్వ హయాంలో చిన్న పత్రికలకు, జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపుని స్తామన్నారు. షణ్ముఖ వెలుగు దినపత్రిక కూడా వాస్తవాలు ప్రచురించి గ్రామస్థాయిలో (తరువాయి 4లో...)

# నిజాన్ని నిర్భయంగా రాసేది షణ్ముఖ వెలుగు దినపత్రిక

## యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 27)**
నిజాన్ని నిర్భయంగా రాసేది షణ్ముఖ వెలుగు దినపత్రిక అని యర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం రాత్రి మార్కాపురం పట్టణంలోని సెవెన్స్ హిల్స్ నందు షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రచురించిన యర్రగొండపాలెం నియోజకవర్గ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ నేడు పత్రికా రంగం రంగుల ప్రపంచంతో పోటీ పడుతున్న నేపథ్యంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక సైతం తన ప్రాబల్యాన్ని పెంచుకుంటూ ప్రధాన పత్రికల సరసన నిలిచిందన్నారు. నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజా మన్ననలు పొందుతున్న పత్రికగా అభివర్ణించారు. పత్రిక మరింత అభివృద్ధి చెంది నిత్యం ప్రజా వ్యతిరేక సమస్యల పట్ల ప్రభుత్వాన్ని నిలదీయాలని ఆకాంక్షించారు. పత్రిక అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక మార్కాపురం ఆర్‌సి ఇన్‌ఛార్జి గుమ్మ అంకయ్య, వైసీపీ పెద్దారవీడు మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, మండల బీసీ సెల్ నాయకులు తోకల ఆవుల యాదవ్, సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, కో ఆప్షన్ నెంబర్ షేక్ బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం







పునరుద్ధరణ ఇంధనం కోసం నాలుగు వేల ఎకరాల్లో ప్లాంటు పెడతామన్నారు. కనిగిరి ప్రాంతములో ఐఐఐటి ఏర్పాటు పైనా ప్రభుత్వము శుభవార్త చెప్పే అవకాశము ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి వెంట ఏ.పి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి ఈఈ పి భాస్కర బాబు, డిఈఈ జగన్ మోహన్‌రావు, ఇతర అధికారులు ఉన్నారు.

## చిన్న గుండెకు చేయూత

బాల్యం ప్రోగ్రామ్స్ ద్వారా చిన్న పిల్లలలకు (4 డీఎస్) పుట్టుకతో వచ్చే లోపాలు, ఎదుగుదలలో లోపం లాంటి (32 రకాల వ్యాధులు లేదా రుగ్మతలు) వాటికి ఉచితంగా స్క్రీనింగ్ చేసి ఎంత ఖర్చు అయినా చికిత్స చేస్తామని జిల్లా కలెక్టర్ తమీన్ అన్సారీయా తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, డీఐసీ నోడల్ అధికారి డాక్టర్ భగిరధి, జిజిహెచ్ ఇంచార్జ్ సూపరెంటెండెంట్ డాక్టర్ ప్రభాకర్, డిప్యూటీ సూపరెంటెండెంట్ డా ఎన్ కిరణ్ కుమార్, సీఎస్ఆర్ఎం డాక్టర్ మాధవీలత, అపోలో హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అరుణ్ విజయ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రీతమ్, పీడియాట్రిషన్ డాక్టర్ చంద్ర శేఖర్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





## షణ్ముఖ వెలుగు దిన పత్రిక మరింత అభివృద్ధి చెందాలి

సమస్యల పరిష్కారానికి ముఖ్య భూమిక పోషించాలన్నారు. పత్రికాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక స్టాఫ్ ఫొటోగ్రాఫర్ ఉబ్బా అశోక్, తెలుగుదేశం పార్టీ అద్దంకి నియోజకవర్గ నాయకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



## ఎలక్షన్ సెల్ పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ







## ఈవిఏం గోదామును సందర్శించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సోమవారం స్థానిక మామిడిపాలెంలోని ఈవిఏం గోదామును సందర్శించారు. నెలవారీ తనిఖీలల్లో భాగంగా గోదాము షట్టర్లకు వేసిన తాళము, సీలును ఆమె పరిశీలించారు. భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యలు, రికార్డులను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆమె వెంట ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, ఇతర సిబ్బంది ఉన్నారు.

## కళారూపాలు, కళలను నేర్చుకోవడం ద్వారా క్రమశిక్షణ అలవాటు

### ఇన్‌కం టాక్స్ ఆఫీసర్ కె స్వర్ణలత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)

కళారూపాలు కళలను నేర్చుకోవటం ద్వారా క్రమశిక్షణ అలవుడుతుందని ఇన్‌కం టాక్స్ ఆఫీసర్ కె.స్వర్ణలత అన్నారు. సంస్కార భారతి ఆధ్వర్యంలో విద్యార్థులకు కలసి పాడుదాం దేశభక్తి గీతాల బహుమతి ప్రదానోత్సవ సభలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర పోరాటంలో దేశభక్తి గీతాల ప్రాధాన్యత మరువలేనిదన్నారు. ఆంధ్రకేసరి విద్యా కేంద్రంలో జరిగిన కలసి పాడుదాం దేశభక్తి గీతాల పోటీల్లో బృందగీతాలాపన పోటీల్లో సుమారు 40 బృందాలు పాల్గొన్నాయి. వీరిలో నారాయణ ఈటెక్నో, జుపిటర్, ఢిల్లీ, నిర్మల హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ బృందాలుగా ఎంపిక చేసి ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ స్వర్ణలత బహుమతులు అందజేశారు. సభకు అధ్యక్షత వహించిన ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ సాహిత్యం ఆలోచింపజేస్తే సంగీతం ఆనందింపజేస్తుందన్నారు. సంగీత సాహిత్యాలు స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరిపోసాయని పేర్కొన్నారు. ఎకెవికె కాలేజీ ఛైర్మన్ మండువ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులను సన్మార్గంలో తీర్చిదిద్దేందుకు ఎకెవికె విద్యా సంస్థలు నిరంతరం కృషిచేస్తున్నాయని తెలిపారు. సంస్కార భారతి జిల్లా కన్వీనర్ పత్తి రంగమన్నార్ మాట్లాడుతూ కళల ద్వారా సంస్కారవంతమైన సమాజాన్ని రూపొందించేందుకు ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవానికి, స్వాతంత్ర్య దినోత్సవానికి, హిందు దేవతల విశిష్టమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశభక్తి, దైవభక్తిని పెంపొదిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కోటి సూపర్‌మాల్ అధినేత కోటి సూర్యనారాయణ పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా ఐ మురళీకృష్ణ, పద్మా సురేష్, శారద, హరిప్రియ లు వ్యవహరించారు.








## భద్రాచలంలో భద్రాది సీతారాములను దర్శించుకున్న బైరెడ్డి, దారపనేని




(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 27)

కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి సోమవారం భద్రాచలంలోని ఆ భద్రాది సీతారాములను దర్శించుకున్నారు. పుణ్య దంపతులైన ఆ సీతారాముల దర్శనంతో కుటుంబంలో ఇంటిళ్లపాది సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వెలుగోందుతారని,అందరి బంధువు భద్రాచల రామయ్య, ఆదుకునే ప్రభువు, అయోధ్య రామయ్య, అందరికీ చేయూతనిచ్చే సీతారామయ్య, కోర్కెలు తీర్చే కోదండరామయ్య అని భక్తులు అపారమైన నమ్మకంతో భద్రాచలంలోని సీతారాముల వారిని దర్శించుకుంటారని, దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు. యడవల్లి వెంకటరెడ్డి, జాజం హరికృష్ణ సీతారాములను దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## యర్రగొండపాలెం సీఐ ప్రభాకర్‌రావును సన్మానించిన టీడీపీ నాయకులు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 27)

గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు పురస్కారాన్ని అందుకున్న యర్రగొండపాలెం సర్కిల్ సీఐ సిహెచ్ ప్రభాకర్ రావు టీడీపీ నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలో సీఐ ప్రభాకర్ రావు సేవలను కొనియాడారు. నియోజకవర్గంలో లా అండ్ ఆర్డర్ అమలు పరచడంలో, కేసుల పరిష్కారంలో త్వరగతిన చొరవ చూపినందుకు జిల్లా యంత్రాంగం గుర్తించి ఉత్తమ పురస్కారం అందించినందుకు, నియోజకవర్గానికి పేరు తీసుకువచ్చినందుకు టీడీపీ నాయకులు సీఐ ప్రభాకర్ రావు అభినందించారు. ఇలాగే తమ సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు పయ్యావుల ప్రసాద్ రావు పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్), టీడీపీ నాయకులు మంత్రు నాయక్, సత్యనారాయణ గౌడ్, రెంటపల్లి సుబ్బారెడ్డి, వెంకట్రావు గౌడ్, నక్కా రాములు, కిషోర్ సింగ్, శనగా వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు శుభాకాంక్షలు

### లోకేష్ యువగళం పాదయాత్రకు రెండేళ్ళు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 27)

జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో యువత , నిరుద్యోగులు , ప్రభుత్వ ఉద్యోగులు పడుతున్న కష్టాలు యువగళం పాదయాత్ర ద్వారా ప్రత్యక్షంగా తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా ముందుకు సాగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ ,మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ , యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారు నారా లోకేష్ బాబు. యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నారా లోకేష్ బాబు నెరవేరుస్తున్నట్లు తెలిపారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి ఘన నివాళి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 27)

నెల్లూరు నగరంలోని,ముత్తుకూరు బస్టాండ్ నుండి విఆర్సి సెంటర్ వరకు సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా , రాజ్యాంగ గౌరవ ర్యాలీ నిర్వహించి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు శిపారెడ్డి వంశీధర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ రద్దు చేస్తుందని చెప్పడం పూర్తిగా అవాస్తవం. బీజేపీ ప్రభుత్వ హయాంలో కేవలం 15 సార్లు మాత్రమే రాజ్యాంగ సవరణ జరిగింది. కానీ కాంగ్రెస్ హయాంలో ఎన్నో మార్లు రాజ్యాంగాన్ని సవరిస్తూ, దుర్వినియోగం చేశారు. అంబేద్కర్‌ని వారసులమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు గతంలో ఆయనను రెండు సార్లు ఎందుకు ఓడించారని ప్రశ్నించారు."అంబేద్కర్ ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకాలు కావాలని, "మనకు ఓటు హక్కు, సమాన విద్యావకాశాలు, కుల మతాలకు అతీతంగా సమానత్వం ఇవన్నీ అంబేద్కర్ రాజ్యాంగం వల్లే సాధ్యమయ్యాయి. ఆయన మహోన్నత వ్యక్తిత్వం నేటి తరాలకి స్ఫూర్తి" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అశోక్ నాయుడు, ప్రధాన కార్యదర్శి నరేష్, నవీన్, ఓబీసీ మోర్చా జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రసాద్, మండల అధ్యక్షులు, మింగా కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి సహకరించండి

### మంత్రి డోలా వీరాంజనేయ స్వామికి అర్జీ అందజేసిన దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా కార్యదర్శి పందిటి మోహన్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 27)



ఎస్సీ, ఎస్టీలను అభివృద్ధికి సహకరించాలని, ఎస్సీ,ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులను ఎస్సీలకు కేటాయించాలని కోరుతూ మంత్రి డోలా వీరాంజనేయ స్వామికి దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ అర్జీ అందజేశారు. డీఎస్సీ త్వరగా నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. మోడల్ స్కూల్ నందు బాయ్స్ కి హాస్టల్ ఏర్పాటు చేయాలన్నారు. త్రిపుల్ ఐటీ కనిగిరిలో ఏర్పాటు చేయాలని కోరారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక భవనాన్ని కనిగిరిలో నిర్మించాలన్నారు. ఎస్సీ స్మశాన వాటికలలో ప్రహరీలు అభివృద్ధి పనులు ఏర్పాటు చేయాలన్నారు. మోడల్ స్కూల్ నందు బాలికలకు ప్రవేశ సీట్లను పెంచాలన్నారు. ఎస్సీలకు గత ప్రభుత్వం రద్దుచేసిన 27 పథకాలను పునర్దరించాలన్నారు. కనిగిరి నందు ఉన్న ఎస్సీ హాస్టలను పునర్నిర్మించాలన్నారు. కనిగిరిలోని ఎస్సీల సమస్యలు పరిష్కరించాలని వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరస్వామిని కనిగిరి అభివృద్ధి పనులు ప్రారంభించడానికి విచ్చేసిన సందర్భంగా కనిగిరిలోని టిడిపి కార్యాలయం నందు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో ఆయన కలిసి ఎస్సీలు ఎదుర్కొంటున్న పై సమస్యలపై అర్జీ రూపంలో ఆయనకు అందజేశారు. ఈ క్రమంలో త్వరలోనే డీఎస్సీని ఏర్పాటు చేస్తామని ఎస్సీల అభివృద్ధికి తోడ్పాటున అందిస్తామని ఆయన తెలిపారు.

# విధుల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించబోం

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)



విధుల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించబోనని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా హెచ్చరించారు. సోమవారం జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణతో కలిసి ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. వివిధ కేటగిరీలలో సచివాలయాల ద్వారా అందించాల్సిన సేవలు పేలవంగా ఉండడం, ఎంపీడీవోల పర్యవేక్షణ సరిగా లేకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసారు. సింగరాయకొండ, ఎర్రగొండపాలెం ఎంపీడీవోలకి షోకాజు నోటీసులు జారీ చేయాలనీ జెడ్పీ సీఈవోకు చెప్పారు. స్కూల్ టాయిలెట్ల తనిఖీ, బయోమెట్రిక్ హాజరు, ఏపీ సేవా సర్వీసుల పేమెంట్ డబ్బులు సకాలంలో జమ చేయడం, హౌస్ జియో కో-ఆర్డినేట్స్, ఎన్.పి.సి.ఐ. నమోదు విషయంలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సాహించబోనని ఆమె స్పష్టం చేసారు. పలుమార్లు చెప్పినా ఈ విషయాలలో పురోగతి కోసం ఎందుకు ప్రత్యేకంగా దృష్టి సారించడం లేదని ఎంపీడీవోలపై ఆగ్రహం వ్యక్తం చేసారు. 6 ఏళ్ల లోపు చిన్నారులకు ఆధార్ కార్డుల నమోదు కోసం ఏర్పాటు చేస్తున్న శిబిరాలను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అగన్వాడీ కేంద్రాలలో తాగు, టాయిలెట్లకు నీటి వసతి సత్వరమే కల్పించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ లలో పారిశుధ్యంతో పాటు మంచి నీటి కుళాయి కనెక్షన్లు, ఇంటి పన్నులపై దృష్టి పెట్టాలని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో లక్ష్యం మేరకు పని దినాలు కల్పించి లేబర్ బడ్జెట్ ను వినియోగించుకునేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కలెక్టరు దిశా నిర్దేశము చేశారు. ఫిబ్రవరి ఒకటో తేదిన సామూహిక గృహ ప్రవేశాలు ఉన్నందున పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో హౌసింగ్ పీడీ పి శ్రీనివాస ప్రసాద్, డీపీవో వెంకట నాయుడు, డీడబ్ల్యూఎంఏ పీడీ జోసఫ్ కుమార్, జెడ్పీ సీఈఓ చిరంజీవి, సీపీవో వెంకటేశ్వర్లు, పరిశ్రమల జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించండి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్

### ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 407 అర్జీలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 27)



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జడ్పీ సిఇవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

**అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎఐఎస్ఎఫ్**

జిల్లాలో పలు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో యథేచ్ఛగా అధికఫీజులు వసూలు చేస్తున్నారని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ విద్యార్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మెయిన్స్, నీట్ లాంటి పరీక్షల పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులపై బలవంతంగా ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. సమయపాలన కూడా పాటించకుండా తరగతులు ఎక్కువసేపు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. దీంతో పదుల సంఖ్యలో విద్యార్థులు ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, వెంటనే స్పందించి ప్రైవేటు కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

**కండలేరు ముంపు గ్రామాలవాసులకు ఉద్యోగాలు కల్పించాలి**

తెలుగుగంగ ప్రాజెక్టు అంతర్భాగమైన కండలేరు జలాశయం నందు సుమారు 22 గ్రామాల ప్రజలు ముంపునకు గురై ఇళ్లు, భూములు కోల్పోయారని, వీరిలో ఇంకా చాలామందికి ఉద్యోగాలు ఇవ్వాలని, వెంటనే మూడో జాబితా తయారు చేసి అర్హులందరికి ఉద్యోగాలు ఇవ్వాలని కండలేరు ముంపు గ్రామాల నిరుద్యోగులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. గతంలో జివో 98 మేరకు ఉద్యోగాలకు దరఖాస్తు చేయాలనే సమాచారం ముంపు వాసులకు తెలియనందున, ఎటువంటి ప్రచారం చేయనందున చాలామంది దరఖాస్తు చేయలేదన్నారు. 5494 కుటుంబాల వారు నిరాశ్రయుల్కెత్కె అధికారులు ప్రాజెక్టు నందు ముంపునకు గురైన అందరికి సమాచారం ఇవ్వని కారణంగా మొదటి జాబితాను 168 మంది, రెండవజాబితాలో 106 మందితో తయారుచేశారని, ఇంకా మిగిలిన అందరితో మూడో జాబితా తయారుచేసి ఉద్యోగాలు ఇవ్వాలని వారు కలెక్టర్‌కు విన్నవించారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 407 అర్జీలు**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 407 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 157 మున్సిపల్‌శాఖకు సంబంధించి 32, పోలీసు శాఖలకు సంబంధించి 63, సర్వేకు 35 , పంచాయతీరాజ్‌శాఖకు 27, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 10 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంలోనే ముదిరాజులకు సముచిత స్థానం

### మాజీ మంత్రి విడుదల రజిని



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 27)

దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వం ముదిరాజులకు కార్పొరేషన్ చైర్మన్ ఏర్పాటు చేయడమే కాకుండా వారికి ఆర్థికంగా రాజకీయంగా సుమచిత స్థానం కల్పించిన నేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని మాజీ మంత్రి విడుదల రజిని అన్నారు. సోమవారం విడుదల రజిని కార్యాలయంలో రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కొర్నే నారాయణ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని అట్టడుగు వర్గాలైన బీసీలను గుర్తించిన నేత ఆయననని, ముఖ్యంగా ముదిరాజులకు కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు నియమించడమే కాకుండా స్థానిక సంస్థల్లో సుమిచితస్థానం కల్పించి మార్కెట్ యార్డ్ చైర్మన్, జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచులుగా పలు నియోజకవర్గాల్లో నియమించిన ఘనత ఆయనకే చెల్లింది. బీసీలు అంటే బ్యాక్ బోన్ అని నిరూపించిన నేత కూడా జగన్ అన్నయ్యనని ఆమె అన్నారు. రాష్ట్రంలో ఉన్న 15 లక్షల మంది ముదిరాజులంత ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని, వారికి ఏ ఇబ్బంది ఉన్న కష్టం వచ్చినా వైఎస్ఆర్ సీపీ, ముదిరాజు ఆడబిడ్డగా విడుదల రజిని నీకు అండగా ఉంటుందని ఆమె భరోసా కల్పించారు. వైఎస్‌ఆర్సిపి ముదిరాజ్ సంఘ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్ ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కీలకమైన ముదిరాజ్ విభాగానికి అధ్యక్షుడిగా చేసిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా రాష్ట్రంలోని నియోజకవర్గంలోల పర్యటించి వైఎస్‌ఆర్సిపి ముదిరాజ్ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటానన్నారు, ముదిరాజుల ముద్దుబిడ్డ విడుదల రజిని సోదరి అండదండలతో రాష్ట్రంలోని ముదిరాజులందరికీ పార్టీ తరపున తాను సేవా కార్యక్రమాలు నిర్వహించి పార్టీ బలోపేతంలో కృషి చేస్తానన్నారు. రజిని లాంటి నేత మన రాష్ట్రంలో మనకు ఉండటం మన ముదిరాజ్ జాతి అదృష్టమని, ఆమె ఆలోచన, మార్గదర్శనములో ముదిరాజులు అందరూ ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకునేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వెలుగు మద్దిలేటి స్వామి ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కోశాధికారి బాల బోయిన పాపారావు ముదిరాజు రాష్ట్ర నాయకులు తుమ్మ శ్రీనివాసరావు ముదిరాజ్, కోటి, బాలు, ఈశ్వర్, గువ్వల సైదయ్య, బొడ్డు నరసింహారావు, సాయి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉచిత సామూహిక వ్రతాలు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 27)

వినుకొండ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ నందుగల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో లిఫిబ్రవరి 7వ తేదీ ఉదయం 10 గంటలకుఅద్భుత ఫలితాలను ఇచ్చే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వ్రతాలను సామూహికంగా భక్తుల వద్ద నుండి ఎటువంటి రుసుము వసూలు చేయకుండా, ఉచితముగా జరుపనున్నట్టు విశ్వహిందూ పరిషత్ ,ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. అందుకు సంబంధించిన కరపత్రాలను శ్రీవారి సన్నిధిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ పల్నాడు జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్ మాట్లాడుతూ సామాన్య భక్తులకు దైవాన్ని చేరువ చేయాలని, దేవాలయాలను ఆదాయ వనరులుగా కాక, మన సంస్కృతి సాంప్రదాయాలు, విలువలు ప్రదవిల్లే నిలయాలుగా, భక్తులకు స్ఫూర్తిని, తత్వాన్ని ప్రబోధించే ఆధ్యాత్మిక కేంద్రాలుగా, దైవ నిలయాలుగా గత వైభవాన్ని పునరుద్ధరించాలని యిటీవలి హైందవ శంఖారావం సభ లక్ష్యాల మేరకు ఈ ఉచిత, సామూహిక శ్రీవారి వ్రతాలను దేవాలయ కమిటీ వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వ్రతాలు నోచుకున్న వ్యక్తులకు లేదా దంపతులకు స్వామివారి అనుగ్రహంతో విశేష ఫలితాలు వెంటనే లభిస్తాయని తగిన పూజ సామాగ్రి తెచ్చుకోవాల్సి ఉంటుందని ఆలయ అర్చకఅర్చకులు శ్రీనివాసుల శ్రావణ్ కుమార్ తెలియజేశారు. వ్రతాల్లో పాల్గొన్న భక్తులకు వ్రతం అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ జీ వి ఆంజనేయులు , మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ప్రత్యేక ఆహ్వానితులని విశ్వహిందూ పరిషత్ జిల్లా సమరసత అధ్యక్షఅధ్యక్షులు గజవల్లి నాగ పవన్ కుమార్ చెప్పారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి రూపకల్పన చేసిన విశ్వహిందూ పరిషత్ మరియు ఆలయ కమిటీ వారు అభినందనీయులని స్థానిక బీఈడీ కాలేజీ కరస్పాండెంట్, బ్రాహ్మణ సంఘ నేత గాలి శ్రీనివాసరావు, సత్సంగ నిర్వాహకురాలు లి తెలగం శెట్టి పావనిలి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాళ్ళ రామకోటేశ్వరరావు, గోగులపాటి మాధవరావు గుడిపాటి కోటేశ్వరరావు, అచ్యుత కృష్ణ సుబ్బారావు, నరేంద్ర వాసు, గోనుగుంట్ల ఘంటారావు, కంచర్ల భద్రయ్య, భవనాసి సాంబశివరావు, అనసూయ, రాము, భక్తులు పాల్గొన్నారు.





# వెలుగు వివోఏలకు కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి

## ఒంగోలు కలెక్టరేట్ వద్ద నిరసన




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)

వెలుగు వివోఏలకు కాలపరిమితి సర్కులర్ రద్దు చేయాలని ఒంగోలు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏపీ వెలుగు యానిమేటర్ ఉద్యోగుల సంఘం సిఐటి యుప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ వివోఏలకు కాలపరిమితి సర్క్యులర్ మెడ మీద కత్తిలాగా ఉందని వెంటనే రద్దు చేయాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గ్రామ సమైక్య సంఘాలను మెర్జ్ కలపటం లాంటి పనులు సెర్ఫ్ అధికారులు ఆపాలని ఉపాధి దెబ్బతీస్తుంది. ఇది మానవ వనరులకు విఘాతం కలిగించుతుంది. ఎక్కువ సంఘాలు ఉన్న విఓ్ఏ ల నుండి తక్కువ సంఘాలు ఉన్న విఓఏలకు సర్దుబాటు చేయాలని , ఎటువంటి రాజకీయం ఉండకూడదు అని కోరుతున్నాం. ఇప్పటివరకు 15 సంఘాల లోపు ఉన్న విఓఏ లకు వేతనాలు చెల్లించబడలేదు.ఉపాధి కోల్పోయిన ప్రతి ఉద్యోగికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి. జెండరు , వయసు , చదువు పేరుతో తొలగింపులు ఆపాలి .గ్రామ సమైక్య సంఘంలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నారు వేతనాలు లేకపోయినా గ్రామ సంఘాలు ఇచ్చే కొద్దిపాటి పారితోష్కని జీవనం సాగించారు .ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని గ్రామ సంఘాల్లో చర్చించి పొదుపుసభ్యలందరికీ ఆ పథకాలు అందేలాగా కృషి చేస్తున్నారు. పొదుపు సంఘాల నిర్వహణకు పుస్తకాలు నిర్వహణకు మహిళ అభివృద్ధికి స్వావలంభనకు కృషి చేస్తున్నారు పొదుపు సంఘాల మహిళలను చైతన్య పరిచి సంఘాలను అభివృద్ధిపరిచి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చూడడంలో పాటు పొదుపు సంఘాల మహిళల్లో ఒకరిగా మారిన వివో ఏ సేవలను ప్రభుత్వం గుర్తించి పదివేల రూపాయలు వవేతనం చెల్లింపు కోసం జీవో విడుదల చేయడం జరిగింది. 2019 డిసెంబర్లో రాష్ట్ర ప్రభుత్వం వివోఏల కాలపరిమితి సర్క్యులర్ జారీ చేశారు. 2022 డిసెంబర్ నాటిక అందరూ తొలగిపోవాలని కొత్తవారిని నియమించాలని చెప్పారు ఇంతటి ప్రమాదకరమైన కాలపరిమితి సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలని నిరసన కార్యక్రమంలో శ్రీనివాసులు తెలిపారు. కాల పరమతి సర్క్యులర్ రద్దు చేయాలి హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని పది లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి వివో ఏ ల మెర్జ్ ఆపాలి అన్ని రకాల బకాయిలు చెల్లించాలి లోకో యాప్ వర్కు కోసం ఫైవ్ జి మొబైల్ ప్రభుత్వమే ఇవ్వాలి , వాలంటరీ ఐడితో పని చేయించరాదు .వివోఏ ఐ డి తో ద్వారా పనిచేయించాలి. ఉపాధి కోల్పోయిన వారికి నష్ట పరిహారంఇవ్వాలి. మహిళా మార్ట్ లకు సరుకులు కొనుగోలుకై టార్గెట్ ఇచ్చే పద్ధతి రద్దు చేయాలి , వేతనాలు చెల్లింపు చెక్కులపై సీసీ ,ఏపీఎం తొలగించిన వారిని విధులకు తీసుకోవాలని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాశీరత్నం, లక్ష్మి , మాధవి ,తెహరా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపి ఆర్ పిఏ జిల్లా అధ్యక్షులు జి.శేషయ్య ప్రసంగించారు. అనంతరం కలెక్టర్ కు అర్జీ అందజేశారు.

---

# అవార్డులు అన్నీ అధికారులే పంచుకున్నారు

### డీపీఓ తీరుతో పంచాయితీ వ్యవస్థకు అవమానం

### సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, పర్యావరణ పరిరక్షణ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ జి వీరభద్రాచారి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)

26న జరిగిన గణంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులను అధికారులే ప్రకటించుకొని పంచుకున్నారని, గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులను,కార్యదర్శులను,శానిటేషన్ కార్మికులను విస్మరించడం అధికారుల స్వార్థ పూరిత భాధ్యతా రాహిత్యమునకు నిదర్శనమని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు,పర్యావరణ పరిరక్షణ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ జి.వీరభద్రా చారి విమర్శించారు. సోమవారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతియేటా ఆగష్టు15 స్వాతంత్ర్య దినోత్సవంలో కూడా అవార్డుల పందేరంలో అధికారులే ముందుంటున్నారని అన్నారు. ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పంచాయితీ అధికారి తీరుతో పంచాయితీ వ్యవస్థకు తీవ్ర అవమానం జరిగిందన్నారు. ఏడు వందల పైగా ఉన్న గ్రామాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందున్న సర్పంచులు, కార్యదర్శులు అవార్డుల్లో లేరని అన్నారు. ఎంపీటీసీ,జడ్పీటీసీ, ఎంపీపీ,కార్పొరేటర్లులో కనీసం ఒక్కర్ణయినా ఎంపిక చేయకపోవడం సంబంధిత డీపీఓ, సి.ఈ.ఓ ల వైఫల్యమన్నారు.జిల్లాలో వెలిగండ్ల,కొత్తపల్లి సర్పంచులు తమ సేవా కార్యక్రమాలతో కలెక్టరకు, డీ.పీ.ఓ కు దరఖాస్తు చేసుకున్నా పరిశీలన చేయకపోవడం దుర్మార్గమన్నారు. స్వచ్ఛంద సంస్థలను కూడా విస్మరించి అధికారులకు మడుగులొత్తే సంస్థలకు అవార్డు ప్రకటించారని అన్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం పదిహేనేళ్లుగా స్వచ్ఛందంగా కృషిచేస్తున్న మా సంస్థ దరఖాస్తు చేసుకున్నా గుర్తించకపోవడం జరిగిందని వీరభద్రా చారి అన్నారు. ఈ అవార్డుల పంపిణీలో తీసుకున్న మార్గదర్శకాలను ప్రజలకు బహిర్గతం చేయాలని వీరభద్రా చారి డిమాండ్ చేశారు.

---

# విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి

**విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇబ్బంది లేకుండా మంత్రి గొట్టిపాటి చర్యలు**

**6,7,8,9 తరగతుల వారికి త్వరలోనే**

**మరో 10 వేల సైకిళ్ల పంపిణీకి ప్రణాళిక**

**రోటరీ క్లబ్ నెదర్లాండ్స్ సాయంతో విద్యార్థులకు సైకిళ్లు అందజేసిన మంత్రి గొట్టిపాటి**

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 27)




అద్దంకి నియోజకవర్గంలో అద్దంకిలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులను చదువుల వైపు ప్రోత్సహించేలా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మరో కీలక ముందడుగు వేశారు. సుదూర ప్రాంతాల నుంచి చదువుకునేందుకు అద్దంకి పట్టణానికి వస్తున్న పేద విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. విద్యార్థినులు ఎటువంటి ఇబ్బందీ లేకుండా తమ చదువులు కొనసాగించాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆకాంక్షించారు. అద్దంకి ప్రభుత్వ పాఠశాలకు చెందిన 8,9 తరగతుల బాలికలకు సోమవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మంత్రి గొట్టిపాటి ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. సొంత నిధులు, నెదర్లాండ్స్ రోటరీ క్లబ్ తో పాటు కొందరు దాతల సహాయంతో విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. విద్యార్థినులకు సైకిళ్లను అందజేసిన అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా మిగిలిన వారితో చదువులో పోటీ పడాలని అభిలషించారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రకాశం జిల్లాలో ఎక్కువ మంది పేదలు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేస్తుంటారని వెల్లడించారు. అటువంటి వారు స్కూల్ కు రావాలన్నా సరైన రవాణా సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రవాణా సదుపాయం లేక చదువులు ఆగకూడదన్న మంత్రి గొట్టిపాటి... అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఉన్న సుమారు 40 ప్రభుత్వ పాఠశాలల బాలికలకు సైకిళ్లను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. మంత్రి గొట్టిపాటి ఔదార్యానికి... విద్యార్థులు తమ కరతాళధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు.

**రూ.5 కోట్ల వ్యయంతో ఏడాదిలో 10 వేల సైకిళ్ల పంపిణీ**

ప్రస్తుతం 8,9 తరగతుల బాలికలకు సైకిళ్లు ఇచ్చామని తెలిపిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇక్కడకు వచ్చిన తరువాత 6,7 తరగతుల విద్యార్థినులకు సైకిళ్ల అవసరాన్ని గుర్తించి వారికి కూడా 20 రోజుల్లో అందజేస్తామని హామీ ఇచ్చారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల బాలికలకు సుమారు 10 వేల సైకిళ్లు అవసరమని గుర్తించి.. వాటిని కూడా ఏడాదిలో అందజేస్తామని ప్రకటించారు. రోటరీ క్లబ్ నెదర్లాండ్స్ వారి సహాయం, దాతల సహకారంతో పాటు సొంత నిధులతో నియోజకవర్గ బాలికలకు సైకిళ్లను సమకూర్చుతామని ఆయన హామీ ఇచ్చారు. అందరికీ సైకిళ్లు అందజేయడానికి సుమారు రూ. ఐదు కోట్లకు పైగా వ్యయం అవుతుందని, సంవత్సరంలోపు అందరికీ సైకిళ్లను అందజేస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అదే విధంగా అద్దంకి ప్రభుత్వ పాఠశాలలో మరో ఐదు తరగతి గదులు కావాలని పాఠశాల యాజమాన్యం కోరారని, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తరగతుల నిర్వహణకు మరో ఐదు గదులను త్వరలోనే అందుబాటులోకి తెస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసిస్ట్ డైరెక్టర్ జాస్తి రంగారావు, రోటరీ క్లబ్ నెదర్లాండ్స్ ప్రతినిధులు లియో జ్వాగ్ మేకర్, కీస్ వాన్డెన్ బెర్గ్, కోన్ వెస్సర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



---

# కాకర్ల పంచాయితీలో సైడు కాలువలు ప్రారంభించిన సర్పంచ్ మేళం శివన్నారాయణ



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జనవరి 27)

మండలంలోని శివరాయిని పేట గ్రామంలోని పడమటి బజార్లోని జండా చెట్టు దగ్గర్లో సైడు లేని కారణంగా ఇళ్లలో నుండి వచ్చే మురుగునీరు రోడ్డు మీద చేరి రాకపోకలకు ఇబ్బందికరంగా వుంది అని అక్కడ ఉండే ప్రజలు చెప్పడంతో సోమవారం సైడు కాలువలు తీయించడం జరిగింది. మురుగునీరు నిలువ ఉండి దోమలు ఎక్కువగా రావడం వల్ల అనారోగ్య పాలవుతున్నారని ఆ బజారు సంబంధించిన ప్రజలు సర్పంచ్ మేళం శివన్నారాయణకు చెప్పారు. ఈ విషయాన్ని వెంటనే పంచాయతీ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లి ఈరోజు సైడ్ కాలవలు తిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేళం శివ నారాయణ, పంచాయతీ సెక్రెటరీ రాజకుమారి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుధారాణి, గ్రామ నాయకులు వేమిరెడ్డి రామిరెడ్డి, రమణారెడ్డి, సిహెచ్ బ్రహ్మయ్య, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.



---

# పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణకు శుభాకాంక్షలు





(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జనవరి 27)

మహానటుడు కీ.శే నందమూరి తారక రామారావు కుమారుడు పద్మభూషణ్ అవార్డు గ్రహీత, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు అవార్డు రావడంతో తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం మన్నారు పోలూరు బాలకృష్ణ అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆదివారం మన్నారు పోలూరులోని గొల్ల వీధిలో బాణాసంచా నడుమ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. నందమూరి బాలకృష్ణ అభిమానులు మాట్లాడుతూ అటు రాజకీయంలోనూ, సినిమా ఇండస్ట్రీలోనూ మరియు సేవా దృక్పథంలోనూ ఉన్నతమైన శిఖరాలు అవరోధించాలని, ఇంకా మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆయన అభిమానులుగా ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు రావడానికి కారణం ఆయన చేసిన సేవలే ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో సిద్ధవరం మల్లీ బాలకృష్ణ వర్క్ ప్రెసిడెంట్, పిన్ని బోయిన సుబ్బయ్య, సమాధి రమేష్, ఎంబర మస్తాన్, ఎంబర శ్రీనివాసులు, ఇంటూరి చెంచు రామ్, తాడి మునిశేఖర్, వేమనబోయిన రామ్ సూళ్లూరుపేట మండల జనసేన పార్టీ కన్వీనర్, దశయ్య, షఫీ,రఘు, సూరి, తెలుగుదేశం, జనసేన నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# మూడు రోజుల కస్టడీకి కామేపల్లి తులసిబాబు

## విచారణ చేపట్టనున్న ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)

మాజీ ఎంపీ, ప్రస్తుత శాసనసభ ఉప సభాపతి రఘురామకృష్ణరాజుపై సీఐడీ కార్యాలయంలో జరిగిన దాడి కేసులో రిమాండ్లో ఉన్న కామేపల్లి తులసిబాబును మూడు రోజుల కస్టడీ నిమిత్తం సోమవారం ఒంగోలు తీసుకొచ్చారు. కేసు విచారణ చేపట్టిన జిల్లా ఎస్పీ దామోదర్ అప్పటి సీఐడీ డీజీ సునీల్ కుమార్ సన్నిహితుడైన గుడివాడకు చెందిన తులసిబాబును ఇటీవల అరెస్టు చేయగా, గుంటూరు కోర్టు రిమాండ్ విధించింది. కస్టడీ నిమిత్తం పిటిషన్ వేయగా ఈ నెల 27 నుంచి మూడు రోజుల పాటు కస్టడీకి అప్పగిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌కు తులసిబాబును తరలింపు, అక్కడ నుండి ఎస్పీ ఆఫీస్‌కి తీసుకొని వెళ్లారు. మంగళవారం తులసిబాబును ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ విచారణ చేయనున్నారు.


# వినుకొండ మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్‌కు చీఫ్ విప్ జీవీ సత్కారం



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 27)

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్‌ను సోమవారం ఘనంగా సత్కరించారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. బాధ్యతలు తీసుకున్న దగ్గర్నుంచి నిబద్ధతతో చేస్తున్న కృషికి సముచిత గౌరవం లభించిందని అభినందించారు. పల్నాడు జిల్లాలో ఉత్తమ మున్సిపల్ కమిషనర్‌గా సుభాష్ చంద్రబోస్‌ను ఎంపిక చేసి పురస్కారంతో సత్కరించింది ప్రభుత్వం. సోమవారం వినుకొండలోని చీఫ్ విప్ జీవీ కార్యాలయంలో ఆయన్ను కమిషనర్ సుభాష్ చంద్రబోస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలోనే శాలువా కప్పి సన్మానించిన జీవీ.. సుభాష్ చంద్రబోస్ పురపాలక సంఘాన్ని పారిశుద్ధ్యం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వివిధ పన్ను వసూళ్లలోనూ పల్నాడు జిల్లాలో వినుకొండ మున్సిపాలిటీని అగ్రస్థానంలో నిలిపారని కొనియాడారు. గడిచిన ఏడు నెలలుగా తాము తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పట్టణ పరిధిలో సమర్థంగా ముందుకు తీసుకుని వెళ్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటున్నారన్నారు.

## యర్రగొండపాలెం సిఐ సిహెచ్ ప్రభాకరరావుకు ఘన సన్మానం




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 27)

యర్రగొండపాలెం సిఐ సిహెచ్ ప్రభాకరరావు ఉత్తమ అధికారిగా ఎంపికై గణతంత్ర దినోత్సవం సంధర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న నేపథ్యంలో సోమవారం యర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ అధ్యక్షుడు చేదురి లక్ష్మయ్య, ఆధ్వర్యంలో యర్రగొండపాలెం సిఐ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల శాంతి భద్రతలను కాపాడడంలో, కేసులను త్వరితగతిన పరిష్కరించడంపై ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ అధ్యక్షులు చేదురి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి చేదురి పాలంకయ్య కొదమల జిన్నా, పల్లె ఏసు, పాస్టర్ ఇజ్రాయేలు, చేదురి వెంకటేష్, గర్నెపూడి దాసు, చేదురి మరియదాసు, తదితరులు పాల్గొన్నారు.

## రాంగ్ రూట్ ప్రయాణం చేయకండి

ప్రాణాలు కోల్పోకండి

మద్దిపాడు ఎస్ఐ శివరామయ్య

ప్రజల కోసం ఫ్లెక్సీ (హెచ్చరిక బోర్డు) ఏర్పాటు






(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జనవరి 27)

మద్దిపాడు మండల ప్రజలకు, ప్రత్యేకించి వెల్లంపల్లి గ్రామము, తాళ్లూరు రోడ్డులో ఉన్న కొలచిన కోట దొడ్డవరం తెల్లపాడు తాళ్లూరు మండలాల నుంచి మద్దిపాడు మండలంలోకి వచ్చే ప్రజలు అందరూ కూడా వేల్లంపల్లి గ్రామము దగ్గర నుంచి ఆపోజిట్ డైరెక్షన్లో మద్దిపాడు వచ్చే క్రమంలో యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు కోల్పోయి అవకాశముంది. అదేవిధంగా మీ కుటుంబం అంతా కూడా చిన్నాభిన్నం అయ్యే అవకాశం ఉంది కనుక ప్రతి ఒక్కరు కూడా వేల్లంపల్లి నుంచి మద్దిపాడుకు వచ్చే రూట్లో రాంగ్రోట్లో రాకుండా గుండ్లపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద యూ టర్న్ తీసుకుని క్షేమంగా మీ యొక్క గమ్యానికి చేరాలని మద్దిపాడు పోలీస్ వారి తరఫున తెలియజేస్తున్నాము అలాకాకుండా ఎవరైనా ఆపోజిట్ లో వచ్చినట్లయితే కచ్చితంగా వాళ్ళ యొక్క వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అదేవిధంగా గట్టిగా కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలు మొత్తం కూడా ప్రజల శ్రేయస్సు కోరి మాత్రమే చేయడం జరుగుతుంది.

## బ్రేక్ ఇన్స్పెక్టర్ రవికుమార్‌కి సన్మానం

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 27)

యర్రగొండపాలెంనకు చెందిన పరిశపోగు రవికుమార్ దర్శిలో బ్రేక్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా ఆయన ఉత్తమ అధికారిగా ఎంపికై గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయను సోమవారం యర్రగొండపాలెంలో ఘనంగా సన్మానించారు. రవి కుమార్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఎంతో మందికి డ్రైవింగ్ లైసెన్సులు ఇచ్చి ఆదుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ అధ్యక్షుడు చేదురి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి చేదురి పాలంకయ్య, కొదమల జిన్నా, పల్లె ఏసు, పాస్టర్ ఇజ్రాయేలు, చేదురి వెంకటేష్, గర్నెపూడి దాసు, చేదురి మరియదాసు, తదితరులు పాల్గొన్నారు.







## హెల్మెట్లు ధరించండి ప్రాణాలను రక్షించుకోండి అవగాహన కల్పించిన వెలిగండ్ల పోలీసులు

(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, జనవరి 27)

వెలిగండ్ల స్థానిక బస్టాండ్ సెంటర్లో హెడ్ కానిస్టేబుల్ అచ్చిరెడ్డి కానిస్టేబుల్ సాల్మన్ వీరి ఆధ్వర్యంలో హెల్మెట్లు ధరించండి ప్రాణాలు కాపాడుకోండి అని అవగాహన కలుగజేయటం శుభసూచికమని వెలిగండ్ల మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించి సురక్షితంగా మీ గమ్యస్థానాలకు చేరుకోవాలని మిమ్మల్ని నమ్ముకొని మీ కుటుంబ సభ్యులు ఎంతో ఎదురు చూస్తుంటారని వారన్నారు.




## చివరి ఆయకట్టు వరకు నీటిని అందించడమే లక్ష్యం

నీటి సంఘాల పదవులు అలంకరణ కాదు, బాధ్యత

ప్రాజెక్టుల్లో నీటిని తోడేసి, ఇసుక అమ్ముకున్న చరిత్ర జగన్‌రెడ్డిది

రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా సంఘాలు అప్రమత్తంగా ఉండాలి

విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 27)

అద్దంకి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, సమస్యలు తలెత్తకుండా, చివరి ఎకరం వరకు సాగునీరు అందేలా నీటి సంఘాల సభ్యులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. అద్దంకిలో సాగునీటి సంఘాల అధ్యక్షులు, జలవనరుల శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి సంఘాల పదువులు అనేవి అలంకరణ కాదని, అది ఒక బాధ్యత అని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యతతో ఇచ్చిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన హితవు పలికారు. సుమారు వెయ్యి మంది వరకు ఉన్నసాగునీటి సంఘాల సభ్యులు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తే, దాదాపు 1.75 లక్షల ఎకరాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సాగునీరు అందుతుందని తెలిపారు. అందరూ కలిసి పని చేసి, ముఖ్యమంత్రి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. సాగునీటి సమస్యలతో రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా చూడాలని మంత్రి గొట్టిపాటి మరోసారి స్పష్టం చేశారు.



**గుండ్లకమ్మను నిర్వీర్యం చేసి.. ఇసుక దోచేసి...**

గడిచిన ఐదేళ్ల కాలంలో సాగునీటి వ్యవస్థను జగన్ మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారని ఆరోపించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టును నిర్వీర్యం చేయడమే కాకుండా, గేట్లు విరగొట్టి, ఇసుక దోపిడీకి పాల్పడిన చరిత్ర జగన్ ప్రభుత్వానిదే అన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక రాష్ట్రంలోనూ విరిగిన ప్రాజెక్టుల గేట్లను యుద్ధ ప్రాతిపదికన బిగించి రైతుల సాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చేసిన చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదని అన్నారు. అదే స్ఫూర్తితో సీఎం చంద్రబాబును ఆదర్శంగా తీసుకుని సాగునీటి సంఘాల సభ్యులు రైతులకు ఇబ్బందులు లేకుండా చేయాలన్నారు. వ్యవసాయ సీజన్ మొదలయ్యే సరికి జంగిల్ క్లియరెన్స్‌తో పాటు కాలువల మరమత్తులు పూర్తి చేయాలని మంత్రి గొట్టిపాటి అధికారులను ఆదేశించారు. అదే విధంగా వాట్సప్ గ్రూపులను ఏర్పాటు చేసుకుని సాగునీటి సమస్యలను ఫొటోలు తీసి సమస్య పరిష్కారమయ్యే విధంగా జల వనరుల శాఖ అధికారులను అప్రమత్తం చేయాలని సంఘాల సభ్యులకు మంత్రి గొట్టిపాటి సూచించారు. జలవనరులశాఖ అధికారులతో పాటు సాగునీటి సంఘం సభ్యులూ సాంకేతికను వినియోగించుకోవాలన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పై వెంటనే విచారణ చేపట్టాలి

- బాధితులకు సత్వర న్యాయం అందేలా చేయాలి

- జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ - గ్రీవెన్స్‌కు 76 అర్జీలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)




ప్రజా ఫిర్యాదులను పరిష్కారించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఏ ఆర్ దామోదర్, పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలు వారి ఫిర్యాదుల గురించి జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులుకు విన్నవించుకున్నారు. ఎస్పీ ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అందిన ఆయా ఫిర్యాదుల పై జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, భూ వివాదాలు, ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి.

**ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని....** తనకు, మరో 10 మంది వ్యక్తులకు ఐటీ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఒంగోలుకు చెందిన ఒక మహిళ వారి వద్ద నుండి సుమారు 30 లక్షలు రూపాయలు తీసుకొని బెంగళూరులోని ఓ ఫేక్ కంపెనీకి పంపించి మోసంచేసి తీసుకున్నా డబ్బులు తిరిగి ఇవ్వలేదని బాధితులు ఫిర్యాదు చేశారు. తన ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ డీటెయిల్స్ పెట్టించుకుని మీకు లోన్ లోన్ మంజూరయిందని నమ్మబలికి ఇన్సూరెన్స్, ఫస్ట్ ఇన్స్టాల్మెంట్ , ఇతర కారణాలు చెప్పి పలు దఫాలుగా రూ.77, 789 ఫోన్ పే ద్వారా కొట్టించుకుని సైబర్ వ్యక్తి మోసం చేశాడని ఓ బాధితుడు ఫిర్యాదు చేశారు. ప్రజలు ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా కాల్ చేసి బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్ , ఓటీపీ, ఇతర పర్సనల్ వివరాలు అడిగితే ఇవ్వొద్దని, ఏదైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ సైబర్‌క్రైం.జీవోవి.ఇన్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ సురేష్ బాబు, చీమకుర్తి సీఐ సుబ్బారావు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, డీటీసీ సీఐ షమీముల్లా, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓరుగంటి చెన్నకేశవరావును ఘనంగా సన్మానించిన ఎంపీడీవో సరోజినీ దేవి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 27)

వాసవి క్లబ్ జోన్ చైర్మన్‌గా ఎన్నికైన ఓరుగంటి చెన్నకేశవరావును రెంటచింతల ఎంపీడీవో సరోజినీ దేవి సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో ఓరుగంటి చెన్నకేశవరావు ముందుంటారని, వికలాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ, ఉచిత నేత్ర వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేలాది మందికి కంటి ఆపరేషన్లు చేయించిన ఘనత చెన్నకేశవరావుకు దక్కుతుందన్నారు. చెన్నకేశవరావు సేవలను గుర్తించిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు రవిచంద్రన్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డును అందజేయడం జరిగిందని అన్నారు. అలానే చెన్నకేశవరావుకు వాసవి క్లబ్ జోన్ చైర్మన్ గా అవకాశం రావడం సంతోషకరమని మున్ముందు మరిన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నత పదవులను అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ రీజియన్ చైర్మన్ మేడం నాగేశ్వరరావు, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు భవనాసి రవితేజ, బత్తుల బ్రహ్మం, కోశాధికారి బచ్చు రాజ్ కుమార్, సభ్యులు గంగిశెట్టి రాధాకృష్ణమూర్తి, చుండూరి సత్యనారాయణ, పందిరి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)









ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్, జీ-445 (భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థ) 2025 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను సోమవారం విద్యుత్‌శాఖ ఎస్ఈ కార్యాలయంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ కట్టావెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు అందరూ మెరుగైన సేవలు అందించాలని " పీఎం సూర్య ఘర్" ద్వారా వినియోగదారులకు ప్రతి ఇంటికి సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకొనే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ టంగా సాంబశివరావు మాట్లాడుతూ అందరు కష్టపడి పని చేయాలని, కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరిస్తునందుకు ఎస్ఈకి ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సీపీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ పి ప్రసాద్, కోశాధికారి ఏ దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్లు రమేశ్, సురేష్, రాష్ట్ర నాయకులు మాచవరపు వెంకటేశ్వర్లు, రమేష్ రెడ్డి, డీవీ ఆంజనేయ ప్రసాద్, ఏ ఆంజనేయులు, వెంకట్రావు, ఎనర్జీ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐవైఎఫ్ ప్రకాశం జిల్లా మహాసభలు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)

అఖిల భారత యువజన సమాఖ్య ప్రకాశం జిల్లా 16వ మహాసభలు ఒంగోలులోని ఘనంగా నిర్వహించడం జరిగిందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి ప్రభాకర్ తెలియజేశారు. ఈ మహా సభలకు ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించడం జరిగిందని వారు అన్నారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి 200 మంది యువతీ యువకులు పాల్గొని మహాసభను జయప్రదం చేశారని వారు తెలియజేశారు. ఈ మహాసభలలో 29 మందితో నూతన కౌన్సిల్ ను ఎన్నిక చేయడం జరిగిందని వారు తెలిపారు.

**ఏఐవైఎఫ్ నూతన జిల్లా సమితి ఎన్నిక**

ఏఐవైఎఫ్ ప్రకాశం జిల్లా మహాసభలలో నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగిందని నూతన జిల్లా అధ్యక్షులుగా ఆర్ కరుణానిధి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి ప్రభాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి రాంబాబు, ఉపాధ్యక్షులుగా సుబ్బారావు, మనోజ్ కుమార్ సురేష్, పవన్ కళ్యాణ్, గోపి కోటయ్య, రామాంజనేయులు కోశాధికారిగా స్వర్ణ వెంకటరమణ ను ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్ తెలిపారు.

**మహాసభలో ఆమోదించిన తీర్మానాలు**

ప్రకాశం జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మహాసభ ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. కనిగిరిలో నిమ్జ్ పరిశ్రమ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మహాసభ తీర్మానం చేసింది. దొనకొండలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి కల్పించాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తీర్మానం చేయడం జరిగింది. మార్కాపురంలో పలకల పరిశ్రమను అభివృద్ధి చేసిఎక్కువ మంది ఉద్యోగాలు కల్పించాలని మహాసభ తీర్మానం చేయడం జరిగింది. అమరావతిని ఫ్రీ జోన్ గా ప్రకటించి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనిమహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది.


# నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీకి భారీ షాక్

## ఆనం విజయకుమార్‌రెడ్డి నాయకత్వంలో

## అధికార పార్టీ టీడీపీ నుంచి వైసీపీలోకి భారీ చేరికలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 27)

ఆనం విజయకుమార్‌రెడ్డి రూరల్ వైసిపి ఇంఛార్జ్‌గా వచ్చిన తరువాత నెల్లూరు రూరల్ నాయకుల్లో కార్యకర్తల్లో ఒక నమ్మకం వచ్చింది. గడచిన 8 నెలల కాలంలో అధికార పార్టీలో కొంతమంది అధికారాన్ని అడ్డం పెట్టుకుని దౌర్జనానికి పాల్పడుతూ అరాచకాలు చేస్తూ రూరల్ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకుల వలన బ్రతికే పరిస్థితులు లేవు అనే విదంగా రూరల్ ప్రజానీకానికి ఒక భయం గొలిపే వాతావరణం నెలకొన్న పరిస్థితుల్లో చాలామందిని అక్రమ కేసులు పెడతాము బెదిరించి అధికార పార్టీలోకి చేర్చబడ్డారు. రూరల్లో భయాందోళనలు నెలకొన్న పరిస్థితుల్లో, నెల్లూరు రూరల్ వై.సి.పి ఇంఛార్జ్ ఆనం విజయకుమార్‌రెడ్డి రూరల్ ప్రజల్లో ఒక ధైర్యం నింపి ప్రతి ఒక్కరికి కొండంత అండగా ఉంటూ ఒక భరోసా కలిగించి ప్రతి ఒక్కరి మనస్సుల్లో గుండె నిబ్బరం నింపి కార్యకర్తలకి నాయకులకు నేను మీకు అండగా ఉన్నాను అని కొండంత అండగా భరోసా ఇస్తున్న పరిస్థితుల్లో ఆనం విజయకుమార్‌రెడ్డి మీద నమ్మకంతో వారి నివాసం నందు నెల్లూరు రూరల్ నియోజకవర్గం 30వ డివిజన్ యువ నాయకులు వీరప్పరెడ్డి ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నుంచి 200 మంది యువత వైసీపీ పార్టీ లోకి చేరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి సోమవారం వై.సి.పి పార్టీలో చేరుతున్న అందరికి ఆప్యాయంగా కండువా వేసి నెల్లూరు రూరల్ వై.ఎస్.ఆర్.సి పార్టీలోకి సాధరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ నెల్లూరు మదన్ మోహన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్‌రావు, నారాయణరెడ్డి, నవీన్‌రెడ్డి, ఇక్బాల్, నాగిరెడ్డి, రజాక్, ముజాఫర్, అలీం, మహిళ నాయకురాలు రోజా రాణి, వాసంతి, 31 డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా ప్రభుత్వన్యాయవాదులు పనిచేయాలి

## ఏజీపీ, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడికి జీవీ అభినందనలు




(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 27)

అభివృద్ధి,అధికారిక కార్యకలాపాలకు న్యాయపరమైన అడ్డంకులు తలెత్తకుండా, ఎదురైన సమస్యల్ని పరిష్కరించడంలో ప్రభుత్వ న్యాయవాదులు కీలకపాత్ర పోషించాలని అన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. వారు ఆ బాధ్యతను ఎంత సమర్థంగా నిర్వహిస్తే అంతవేగంగా ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరడానికి వీలు కలుగుతుందని అన్నారు. దీన్ని కేవలం ఒక ఉద్యోగంగా కాకుండా బాధ్యతగా తీసుకుంటే పరోక్షంగా ప్రజలకు ఎంతో సేవ చేసిన వారు అవుతారని సూచించారు. వినుకొండ జూనియర్ సివిల్ కోర్టులో అదనపు ప్రభుత్వ న్యాయవాది(ఏజీపీ)గా నియమితులైన ముప్పాళ్ల జ్ఞానేశ్వరావు, వినుకొండ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన నక్కా రమణారావు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జ్ఞానేశ్వరరావు, రమణారావును శాలువాలతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిద్దరు జీవీ ఆంజనేయులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# దివ్యాంగులకు అవసరమైన ఉపకరణ పరికరాలు పంపిణీ

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జనవరి 27)

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆసోమవారం కొండేపి జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్‌లో దివ్యాంగుల, వయోవృద్ధుల అవసరమైన ఉపకరణ పరికరములు గుర్తింపు శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి సుమారు 120 పైగా దివ్యాంగులు వయోవృద్ధులు వివిధ రకమైన ఉపకరణ పరికరాల అవసరార్థం శిబిరానికి హాజరైనట్టు దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం మండల జిల్లా అధికారి, మండల ప్రజా పరిషత్ అధికారి, ఐఆర్టి కోఆర్డినేట్స్, జీహెచ్ఎస్ ఆడియో లిస్ట్, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అలానే మంగళవారం సింగరాయకొండ జిల్లా పరిషత్ బాలుర ప్రాథమిక పాఠశాలలో ఇదే శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు తెలియజేసి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.




# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సామాజిక తనిఖీ బృందం




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జనవరి 27)

తిరుపతి జిల్లా తడ మండలంలోని కేజీబీవీ పాఠశాల నందు ఆదివారం సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేశారు. స్కూల్ నందు స్కూల్ క్లీనింగ్, లైబ్రరీ, ల్యాబ్, ఫుడ్, హెల్త్, రికార్డ్స్ తనిఖీ చేశారు. అకాడమిక్ స్టాండర్డ్ చెక్ చేశారు. అనంతరం ఎస్ఎంసి సభ్యులు, స్టాఫ్, స్టూడెంట్స్‌తో మాట్లాడి టీచర్ల పనితీరు అడిగి తెలుసుకున్నారు. ఈ సామాజిక తనిఖీలో ఎస్ ఆర్ పి రవి, డి ఆర్ పి లు మహేష్, మద్దిలేటి, స్కూల్ ప్రిన్సిపల్ రాజమ్మ, స్కూల్ సిబ్బంది, అమ్ములు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముండ్లమూరి వారి పాలెంలో పశు ఆరోగ్య వైద్య శిబిరం




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 27)

మండలంలోని ముండ్లమూరి వారి పాలెం, సుంకిరెడ్డిపాలెంలలో సోమవారం పశు ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. పశు వైద్య అధికారి శివరామకృష్ణ గొర్రెలు, మేకలు, గేదెలకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి గర్భకోశ వ్యాధులు నిర్ధారణ, గొంతు వ్యాపు వ్యాధి, చూడు పరీక్షలు చేశారు. నిరోధక టీకాలు గొర్రెలకు, మేకలకు నట్ట నివారణ మందులు తాపించారు ఈ కార్యక్రమంలో పాడి పరిశ్రమ రైతులు పశు వైద్యులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్‌లో మహిళ ఆత్మహత్య ప్రయత్నం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)

పేరం సౌభాగ్యము వైఫ్ ఆఫ్ వెంకటరావు(45)అనే ఎరుకుల కులముకు చెందిన మహిళ త్రిపురాంతకం మండలంలోని కనక నల్ల పల్లి గ్రామంలో జాన్ పాల్ చర్చి దగ్గరలో నివాసం ఉంటుంది. ఈ నేపథ్యంలో త్రిపురాంతకంలో ఎల్లమ్మగుడి ఉప్పలకుంట వద్ద ఒక డాబా ఇల్లు కొంత ఖాళీ స్థలం తనకు ఉన్నట్లు ఆ స్థలం విషయంలో వాళ్ళు అన్నయ్యలు అయిన పేరం పోలయ్య భార్య సావిత్రి కుమారుడు వాసు మరొక అన్న అయిన పేరం వెంకటేశ్వర్లు భార్య సాలమ్మ మరొక అన్న భార్య అయిన పేరం వరలక్ష్మి ఆ ఇంటిని స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశంతో ఇబ్బంది పెడుతూ పట్టా కాగితాలు అన్నీ తీసుకున్నారు. అందువలన ఈ రోజు ఒంగోలు ఎస్పీ ఆఫీస్ గ్రీవెన్స్ సెల్ కు వచ్చి నా సమస్యను ఎలాగైనా పరిష్కరించుకోవడం నిమిత్తం వెంట ఎలుకలు ముందు తెచ్చుకొని తిని ఎస్పీ గ్రీవెన్స్ సెల్లుకు అటెండ్ అయింది. అక్కడ తను స్పృహ తప్పి పడిపోవుగా పోలీసులు జిజిహెచ్‌లో జాయిన్ చేశారు. వైద్యులు బాధితురాలికి చికిత్స అందిస్తున్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com